క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పడి పూజ



మణికంఠ పూజలో మాలధారులు

ఒంగోలు మెట్రో: ఒంగోలు జయప్రకాష్ కాలనీలో సుబ్రమణ్యం గురుస్వామి భజన బృందం నిర్వహణలో హరిహర పుత్ర అయ్యప్ప స్వామికి మంగళవారం రాత్రి అఖండ పడిపూజ వైభవంగా నిర్వహించారు. ముందుగా అయ్యప్ప భవాని భక్తులశరణ ఘోషతో మండప ప్రాంగణం మారు మోగింది. శివ స్వాములు, భవాని స్వాములు, అయ్యప్ప స్వాములు తీర్థప్రసాదాలు స్వీకరించి అల్పాహారాన్ని స్వీకరించారు. సుబ్రమణ్యం గురుస్వామి సర్వ దీక్ష మాలదారులు పాల్గొన్నారు.

హెచ్‌ఎం కుటుంబ సభ్యులకు చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న దృశ్యం

మద్దిపాడు: మండలంలోని గుండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎంగా పని చేస్తూ ఇటీవల మృతి చెందిన పూనూరి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి 1,50,000 రూపాయల చెక్కు అందింది. మండల విద్యాశాఖధికారి శ్రీ ఎం. శ్రీనివాసరావు మంగళవారం అందించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ శాఖ అధ్యక్షుడు ఎస్. వెంకటేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎన్. రమేష్ బాబు, కె. వసంతకుమారి, కె. హనుమంతరావు, ఆర్. రామారావు, ఎన్వీ సుబ్బారావు, ఆర్. రాధారాణి, వినయకుమార్, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో తెగుళ్ల నివారణ



పొలం పిలుస్తుంది కార్యక్రమంలో అధికారులు, రైతులు

మద్దిపాడు: మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నేలటూరు, పెద్దకొత్తపల్లి గ్రామంలో నిర్వహించారు. శనగ రైతులు ట్రైకోడెర్మా విరిడి ఒక కేజీ విత్తనానికి 8 గ్రాములు చొప్పున కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలన్నారు. వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెవనం పార్కు కోసం స్థల పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న స్టేట్ అడిషనల్ కమిషనర్ శివప్రసాద్

చీమకుర్తి రూరల్: మండలంలోని రామతీర్థం గుడి ప్రాంగణంలో పల్లెవనం పార్కు ఏర్పాటు కోసం స్థలాన్ని స్టేట్ అడిషనల్ కమిషనర్ ఎం.శివప్రసాద్ మంగళవారం పరిశీలించారు. పల్లెవనం కార్యక్రమంలో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఏర్పాటు చేయనున్నారు. కార్యక్రమంలో స్టేట్ విజిలెన్స్ అధికారి బి.భవాని హర్ష, పీడీ జోసెఫ్ కుమార్, ఎంపీడీఓ రాఘవేంద్ర ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సలసల కాగుతున్న నూనెలు



ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలతో పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాటికి తోడు వంట నూనెలు కూడా ఆకాశాన్నంటుతుండటంతో పేదవాళ్లు నాలుగు మెతుకులు తినలేని పరిస్థితి నెలకొంది. ధరలు నియంత్రించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తోందంటూ సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మండి పోతున్న వంట నూనెల ధరలు
- పామాయిల్ కిలో రూ.140.. సన్ ఫ్లవర్ రూ.150
- ధరల నియంత్రణలో కూటమి ప్రభుత్వం విఫలం
- ఇబ్బందులు పడుతున్న సామాన్యులు

చీమకుర్తి రూరల్: వంట నూనెలు సలసల కాగుతున్నాయి. రోజు రోజుకూ ధరలు ఎగబాకుతున్నాయి. వినియోగదారులు అధికంగా ఉపయోగించే పామాయిల్, సన్ ఫ్లవర్ వంటి వంట నూనెల ధరలు మండిపోతున్నాయి. సంతనూతలపాడు నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 2 లక్షలకు పైగా జనాభా ఉంది. 60 వేలకు పైగా కుటుంబాలున్నాయి. ప్రతి కుటుంబానికి నెలకు రెండు నుంచి మూడు లీటర్ల వంట నూనె అవసరం. వీరితో పాటు నూనె ఆధారంగా తినుబండారాలు తయారు చేసి అమ్మకాలు చేపడుతున్నా వారితో కలిపి సగటున నియోజకవర్గంలో నెలకు లక్ష నుంచి రెండు లక్షల లీటర్ల నూనె వాడకం ఉంటుందని వ్యాపారులు చెబుతున్నారు. సామాన్యులకు అందనంత ఎత్తులో వంట నూనెల ధరలు ఉండటంతో వినియోగదారులు హడలిపోతున్నారు. ఓ వైపు వంట నూనె ధరలు మండిపోతుంటే మరోవైపు కూరగాయల ధరలు కూడా అదే స్థాయిలో ఉన్నాయి. మార్కెట్‌కు వెళ్లే ప్రతి వినియోగదారుడి జేబుకు చిల్లులు పడుతున్నాయి. వంట నూనెలపై దిగుమతి సుంకాలు 20 శాతానికి పెంచడంతో వాటి ధరలు సామాన్యుడికి అందకుండా పోతున్నాయని పేద, మధ్యతరగతి ప్రజలు వాపోతున్నారు.

నాలుగు నెలల్లో పైపైకి..

తాము అధికారంలోకి వస్తే నిత్యావసర సరుకుల ధరలను నియంత్రిస్తామని ఎన్నికల ముందు హామీలు ఇచ్చిన కూటమి నేతలు ఏమైపోయారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ధరల నియంత్రణకు కూటమి ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతోనే ఇలా ధరలు మండిపోతున్నాయని విమర్శిస్తున్నారు. వంట నూనెల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం 12.5 శాతం నుంచి 32.5 శాతానికి పెంచడంతో లీటరుకు దాదాపు రూ.50 వరకు పెరిగిందని ధ్వజమెత్తుతున్నారు. ఈ ధరలు మరింత పెరిగే అవకాశలున్నాయిని వ్యాపారులు చెబుతుండడంతో ప్రజలు మరింత నిరాశకు గురవుతున్నారు.

సబ్సిడీ ఊసేదీ?

వంట నూనెలపై కేంద్ర ప్రభుత్వం సుంకాన్ని భారీగా పెంచింది. పామాయల్, సన్ ఫ్లవర్, సోయాబీన్ వంటి వంట నూనెలకు గతంలో బేసిక్ కస్టమ్స్ సుంకాలు ఉండేవి కావు. ప్రస్తుతం వాటిపై కేంద్రం 20 శాతం సుంకాన్ని విధించింది. శుద్ధి చేసిన వంట నూనెలపై 12.5 శాతం ఉన్న సుంకాన్ని 30.5 శాతానికి పెంచేసింది. దీంతో లీటరుపై రూ.35 నుంచి 50 వరకూ ధరలు పెరిగాయి. గతంలో వంట నూనె, కంది పప్పు ధరలు పెరిగినప్పుడు చౌకధరల దుకాణాల ద్వారా ప్రభుత్వాలు సరఫరా చేసేవి. అలాగే వంట నూనెలు, నిత్యావసర సరుకులు ధరలను నియంత్రిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

వంట నూనెల ధరలు ఇలా..

నూనె రకం	3 నెలల క్రితం ధర	ప్రస్తుత ధర
పామాయిల్	రూ. 95	రూ. 140
సన్‌ఫ్లవర్	రూ. 115	రూ. 150
వేరుశనగ	రూ. 180	రూ. 230
రైస్ బ్రాండ్	రూ. 150	రూ. 190

ఇంతలా పెరిగితే ఎలా?



నిత్యావసర సరుకుల ధరలు ఇంతలా గతంలో పెరగడం ఎన్నడూ చూడలేదు. ధరల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి, సంతృప్తిగా భోజనం చేయాలన్నా లెక్కలేసుకోవాల్సి వస్తోంది. వంట నూనె, కూరగాయలు ధరలు కొనాలంటే ఆలోచించాల్సిన రోజులు వచ్చేశాయి.

– మక్కెన రాజోలు, పులికొండ

ఏం కొనలేం .. ఏం తినలేం



మార్కెట్లో పెరిగిన అన్నిరకాల నిత్యావసరాలు, కూరగాయలు ధరల తగ్గింపునకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలి. రూ.500 మార్కెట్‌కు తీసుకెళ్తే 5 రాకల వస్తువులు రావడంలేదు. పేద, మధ్యతరగతి ప్రజలు పెరిగిన వంట నూనె ధరలతో కుటుంబ సభ్యులకు ఇష్టమైన వంటకాలు కూడా సంతృప్తిగా వండి వడ్డించలేకపోతున్నాం.

– అత్యాల ప్రభుదాస్

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థినులు, అందిస్తున్న ఎంఈఓ, రోటరీ క్లబ్ సభ్యులు

చీమకుర్తి: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం చీమకుర్తిలోని పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎంఈఓ కే.శివాజీ చేతుల మీదుగా అందించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు, కార్యదర్శి కడవా రామకృష్ణ, కేవీ సుధాకర్ వాటిని సమకూర్చారు. రోటరీ క్లబ్ సభ్యులు పరాంకుశం శ్రీనివాసమూర్తి, అంబటి వీరారెడ్డి, పేరం శ్రీనివాసరావు, నాగెళ్ళ సత్యం, దొంతు సోమయ్య, స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ డే



మాట్లాడుతున్న నాయకులు

ఒంగోలు టౌన్: నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం పెన్షనర్స్ డే ఘనంగా నిర్వహించారు. యస్. రాబిన్ రవి కుమార్ అధ్యక్షత వహించారు. హైయర్ పెన్షన్ రూ. 9000 ఇవ్వాలని, పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని సమావేశం తీర్మానించింది. రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పి. పేరయ్య, సీఐటీయూ నాయకులు గంటినపల్లి శ్రీనివాసులు, యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంబాబు, సుబ్బారావు, బీవీ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



సంతనూతలపాడు: రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారులు



నాగులుప్పలపాడు: రైతుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న తహసీల్దార్

నాగులుప్పలపాడు: భూసమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ కె. ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కనపర్తి పంచాయతీలోని కుక్కలవారి పాలెంలో మాట్లాడుతూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్వేయర్ రత్నాకర్, ఆర్ఐ రమేష్, వీఆర్ఓ భాగ్యరావు రైతులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులు వల్ల తేలికగా భూ సమస్యలు పరిష్కరిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ ఆఫీసర్ ఎస్. వరకుమార్ వెల్లడించారు. సంతనూతలపాడు ఒకటో సచివాలయంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ప్రసంగించారు. సంతనూతలపాడు తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అధ్యక్షత వహించారు. రైతులు తమ తమ భూములకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే అర్జీలను దాఖలు చేసుకోవచ్చని వరకుమార్ పేర్కొన్నారు. మొత్తం 20 అర్జీలు దాఖలయ్యాయని తెలిపారు. సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, డిప్యూటీ తహసీల్దార్ ఎస్కే మాబు సుభాని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బి. రామ్ తేజ, మండల ఎండోమెంట్స్ ఇన్‌చార్జ్ మద్దినేని శ్రీనివాసరావు, సీఓ నాగేశ్వరరావు, వీఆర్వోలు పి. వెంకటస్వామి, డి. శ్రీనివాసులు, రవికుమార్, ఎం. శ్రీనివాసులు, వెన్నెల, రామాంజనేయులు, హనుమంతరావు పాల్గొన్నారు.

సాబ్జీది ఉన్నత వ్యక్తిత్వం



ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ చిత్రపటం వద్ద పూలమాలలు సమర్పించి నివాళులర్పిస్తున్న నాయకులు

ఒంగోలు సిటీ: యూటీఎఫ్ జెండాను ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేసి, ఆదర్శాలను ఆచరణలో చూపిన ఉన్నత వ్యక్తిత్వం ఉపాధ్యాయ శాసన మండలి సభ్యుడు కామ్రేడ్ షేక్ సాబ్జీ అని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్దుల్ హై, డి.వీ రాంజనేయులన్నారు. మంగళవారం యూటీఎఫ్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ షేక్ సాబ్జీ మొదటి వర్ధంతిని ఒంగోలు యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ పాఠశాల సమస్య పరిష్కారం కోసం 2021 ఆగస్టు నెలలో మండుటెండల్లో మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నాలో రోడ్డు పైనే నాలుగు గంటల పాటు నిర్వహించడం జరిగిందన్నారు. పలాస నుంచి పెనుగొండ వరకు 2022 జూలై నెలలో బస్సు యాత్ర మీటింగ్ స్కూల్ సమస్యలపై నిర్వహించారన్నారు. సీపీఎస్ రద్దు కోసం పాత పెన్షన్ పునరుద్ధరించాలని మహాపాద యాత్ర ఏలూరు నుంచి విజయవాడ వరకు నిర్వహిస్తామన్నారు. 2023 డిసెంబర్ నెల 9,10 తేదీల్లో ఏలూరులో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తాను కడదాకా సంఘం కోసం పని చేస్తానన్నారు. పోరాడే వారిదే జెండా పోరాటాలదే విజయం అని తాను చెప్పే స్ఫూర్తిదాయక బాటలో పయనించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్.రవి, జిల్లాసహాధ్యక్షుడు ఐవీ రామిరెడ్డి, జిల్లా సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, జిల్లా కోశాధికారి ఎస్.చిన్నస్వామి, జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి, ఎస్వీ కొండారెడ్డి, కె.నరసింహారావు, బ్రహ్మయ్య, ఆర్.నారాయణ, జి.హరిబాబు, మాల కొండయ్య తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

దేశాభివృద్ధికి శిక్షణలు దోహదం



మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్ కేశవరెడ్డి



సంతనూతలపాడు: శిక్షణకు హాజరైన అధికారులు



నాగులుప్పలపాడులో మాట్లాడుతున్న కేశవరెడ్డి

మద్దిపాడు: దేశ సర్వతోముఖాభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు తోడ్పడతాయని ఏపీఎస్ఐఆర్డీ జాయింట్ డైరెక్టర్ కేశవరెడ్డి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతున్న శిక్షణ కార్యక్రమానికి మంగళవారం హాజరై మాట్లాడారు. సదరు లక్ష్యాలను సాధించడానికి పంచాయతీ కార్యదర్శులు.. సర్పంచులు ఐక్యంగా తమ వంతు కృషి చేయాలని కోరారు. ఎంపీడీవో వి. జ్యోతి, ఈఓపీఆర్డీ కె. రఘు బాబు, పీఆర్ ఏఈ పి.రవి బాబు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నల్లూరి బాబు, సూపర్ వైజర్లు, వైద్య శాఖ అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: గ్రామాల అభివృద్ధికి అందరూ పాటుపడాలని సంతనూతలపాడు ఎంపీడీవో డి. సురేష్ బాబు కోరారు. సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై మంగళవారం ముగిసిన మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు కార్యక్రమంలో ప్రసంగించారు. సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఐక్యంగా గ్రామాల అభ్యున్నతకు పాటుపడాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖ, తాగునీటి వనరులు, మండల పరిషత్ తదితర శాఖలపై పలువురు అధికారులు శిక్షణ తరగతుల్లో వివరించారు. రిసోర్స్ పర్సన్స్ ఎం. రమణమ్మ కార్యదర్శి పి. రవికుమార్, వైద్య ఆరోగ్యశాఖ ప్రతినిధి శేషారావు, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ మధుసూదన్ రావు ఆయా శాఖలపై శిక్షణ అందించారు. కార్యక్రమంలో సంతనూతలపాడు కార్యదర్శులు, మహిళా పోలీసులు, వెటర్నరీ శాఖ, డిజిటల్ అసిస్టెంట్లు, ఎనర్జీ అసిస్టెంట్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు: గ్రామీణ ప్రాంతాల్లో స్థిరమైన అభివృద్ధి సాధించడమే ప్రభుత్వ ధ్యేయమని జాయింట్ డైరెక్టర్ ఆర్. కేశవరెడ్డి అన్నారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ఏపీ ఎస్ఐఆర్డీ ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖలకు సంబంధించి సిబ్బందికి రెండు రోజులు శిక్షణ కార్యక్రమంలో భాగంగా మాట్లాడారు. ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ వై. మహాలక్ష్మి, ఎంఈఓ రవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

29న చిన్నారుల ఫ్యాషన్ షో



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

ఒంగోలు మెట్రో: నగరంలో ఫ్యాషన్ హంట్ ఈనెల 29 ఆదివారం నిర్వహిస్తున్నట్లు సైనో స్క్వేర్ క్రియేషన్స్ డైరెక్టర్, పీఆర్ఎం టి.సుజిత శేఖర్ తెలిపారు. మంగళవారం స్థానిక అన్నవరప్పాడు 1వ లైనులోని టెన్నీ బెల్స్ స్కూలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. నగరానికి తమ సంస్థను పరిచయం చేసే కార్యక్రమంలో భాగంగా ఐదు నుంచి ఎనిమిది సంవత్సరాల మధ్య వయసు కలిగిన బాల బాలికలకు ఫ్యాషన్‌షో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రథమ విజేతగా నిలిచిన వారికి 2025 లిటిల్ ఐకానిక్ షీల్డ్, ఇద్దరికి రన్నరప్ బహుమతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు ఈ నెల 23వ తేదీ సోమవారం లోపు ఫీజు చెల్లించి నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 9110787892 నంబరును సంప్రదించాలని చెప్పారు. టెన్నీ బెల్స్ స్కూలులో పోటీలు జరుగుతాయన్నారు. ప్రాజెక్ట్ టీం సభ్యులు తుమ్మల చంద్రశేఖర్, హరికృష్ణ, భానుప్రకాష్, రేఖ, మమత, దివ్య సురేఖ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల విజయవంతంపై హర్షం



ఫౌండేషన్ సభ్యులను సన్మానిస్తున్న కుర్రా భాస్కర్ రావు,తదితరులు

సంతనూతలపాడు: మండల కేంద్రంలోని హైస్కూల్లో సూదనగుంట ఫౌండేషన్.. ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీలు విజయవతంతపై మంగళవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ సూదునగుంట రాఘవేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ నెల 7 నుంచి 10 వ తేది వరకు రాష్ట్ర స్థాయి సీనియర్స్ స్త్రీ,పురుషుల కబడ్డీ పోటీలు జరిగిన విషయం విదితమే. కాగా సూధనుగుంట కృష్ణమూర్తి గృహంలో జరిగిన అభినందన కార్యక్రమంలో తొలుతగా కబడ్డీ పోటీలకు విశేషంగా కృషి చేసిన ఫౌండేషన్ చైర్మన్ ప్రసాద్, ఆర్గనైజర్ సూదునగుంట కృష్ణమూర్తిలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కర్ రావు తదితరులు ఘనంగా సన్మానించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుర్రా భాస్కర్ రావు తదితర సభ్యులను.. ఫౌండేషన్ సభ్యులైన కృష్ణమూర్తి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. తానా మాజీ అధ్యక్షుడు డాక్టర్ సూదనగుంట రాఘవేంద్ర ప్రసాద్‌కు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు, వైస్ ప్రెసిడెంట్ సిరిగిరి రంగారావు, డి. రమేష్ తదితరులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మందాడి వెంకటేశ్వర్లు, బొడ్డు శంకర్ బాబు, బి. అంకబాబు, బి. శ్రీనివాస్ రెడ్డి, కె. మల్లికా రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కోదండ రామయ్యకు పూజలు



ప్రత్యేక అలంకరణలో సీతా సమేత అనంత కోదండ రామస్వామి

ఒంగోలు మెట్రో: మార్గశిర మాసం శ్రీరామచంద్ర జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం మంగళవారం కలిసి రావడంతో జిల్లా వ్యాప్తంగా రామాలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. 60 అడుగు రోడ్డు, దిబ్బల రోడ్ లోని రైతు బజార్ దగ్గర శ్రీ అనంత కోదండరామ స్వామి దేవస్థానంలో పూజ క్రతువులను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.



సత్యనారాయణపురంలోని రామాలయంలో మహిళా భక్తుల పూజలు